# In The Cause of Women Empowerment

30.10.2017

మీముందు మేమున్నాము – మీకే భయమూ వద్దు అన్న నినాదంతో చిత్తూరు జిల్లా విద్యార్థినులు, మహిళల్లో అవగాహన కల్పిస్తూ వారిలో మనోస్థైర్యాన్ని నింపడానికి కంకణం కట్టుకున్న నలుగురు మహిళా పోలీసులు నిర్మల, నాగరత్న, భార్గవి, తిరుమలలు అక్టోబర్ 24 నుంచి సైకిల్ యాత్ర చేస్తూ ప్రతి గ్రామంలో, పాఠశాలల్లో, కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో సదస్సులు, ర్యాలీలు చేసుకుంటూ 30.10.2017న మధ్యాహ్నం 3 గంటలకు ద్రావిడ విశ్వవిద్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయం ఎమెనో భవనంలో జరిగిన సదస్సులో పాల్గొని వర్శిటీ విద్యార్థినులను కలిశారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్శిటీ వీసీ ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... విద్యార్థినీల్లో, స్త్రీల్లో చైతన్యం నింపడానికి, ఆత్మహత్యల బారి నుండి వీరిని కాపాడటానికి సైకిల్ యాత్ర అనే బృహత్ కార్యక్రమానికి నాంది పలికిన మహిళా కానిస్టేబుల్‌లను అభినందిస్తూ అందరూ వీరిని స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో స్త్రీలకు ఎదురవుతున్న సమస్యలను ఎవరికి వారు పరిష్కరించుకోవాలన్నారు.

ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్‌లు మాట్లాడుతూ.... విద్యార్థినులు, మహిళలు ఆత్మస్థైరం కోల్పోకూడదన్నారు. ప్రతి ఒక్క మహిళా ధైర్యంగా ఉంటూ అన్ని సవాళ్ళను అధిగమించాలన్నారు. ముఖ్యంగా మహిళా చట్టాలపై అవగాహన కలిగివుండాలన్నారు. విద్యార్థినులు ఎవరైనా ఈవ్ టీచింగ్‌కు పాల్పడితే వెంటనే స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలకు సంబంధించి ప్రత్యేకంగా పోలీసు స్టేషన్లలో మహిళా పోలీసు విభాగాలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొంత మంది విద్యార్థినీలు, స్త్రీలు పాఠశాలల్లో, కళాశాలల్లో, పనిచేస్తున్న సంస్థల్లో ప్రేమ పేరుతో వేధిస్తే ఒత్తిడికి తట్టుకోలేక క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అలా క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పకుండా పోలీసు దృష్టికి తీసుకురావాలన్నారు. కుటుంబంలో భర్త వేధింపులు, కుటుంబ కలహాలున్నా తమ పిల్లలతో ఆత్మహత్యలు చేసుకోకూడదన్నారు. పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. ఎక్కువగా విద్యార్థినీలు, స్త్రీలు చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ముందుకు బాటలు వేసుకోవాలే గానీ నిరుత్సాహానికి, నిస్పృహకు లోనుకాకూడదన్నారు. నిరుత్సాహానికి గురైతే ఏమీ సాధించలేమని, ఏ సమస్యనైనా ఎదుర్కొనే స్థితిలో బాలికలు, స్త్రీలు ఉండాలని కోరారు. వీరిలో తిరుమల, పలమనేరు డివిజన్ కానిస్టేబుల్ మాట్లాడుతూ... స్త్రీల సమస్యలు, వాటిని ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. నిర్మల, కానిస్టేబుల్ మాట్లాడుతూ... మంచిగా విద్యాభ్యాసం చేస్తూ ఎటువంటి ఆటంకాలు వచ్చినా మనో ధైర్యంతో ముందుకు వెళ్తూ వారి యొక్క ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. నాగరత్న, కానిస్టేబుల్ మాట్లాడుతూ... విద్యార్థినీలు, స్త్రీలు సమస్యల్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు గానీ, భర్త గానీ, స్నేహితులు ధైర్యం నింపినట్లైతే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగవన్నారు. ఎక్కువగా బాలికలు, స్త్రీలు క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటుంటారని, ఆ పరిస్థితుల నుండి బయటపడాలంటే విచక్షణా జ్ఞానం అవసరమని తెలిపారు. ఎస్సై నెల్లి భాస్కర్ మాట్లాడుతూ... విద్యార్థినీలు, స్త్రీల యొక్క సమస్యలు తెలుపుతూ వాటి నివారణకు తీసుకోవాల్సిన పరిష్కారం గురించి వివరించారు. సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ... జిల్లాలోని మహిళా కానిస్టేబుల్ అందరిలో ఈ నలుగురు ఈ కార్యక్రమంపై చొరవ చూపి సైకిల్ యాత్రల్లో పాల్గొని స్త్రీలల్లో, విద్యార్థినీల్లో ధైర్యాన్ని నింపుతున్నారన్నారు. ఈ నలుగురి నుండి మరో నలుగురు వారి నుండి అంచెలంచెలుగా పెరుగుతూ ఒక స్త్రీ సమస్యలో ఉంటే, మరో స్త్రీ సహాయం పడే విధంగా అందరూ చైతన్యవంతులు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రామూర్తి, డా.శ్యామల, కుప్పం, గుడుపల్లె పోలీసు శాఖ వారు పాల్గొన్నారు.


Chittoor Dist.
మహిళా పోలీసుల



